# పత్రికా ప్రకటన

తేది.30.07.2017.

## కారులో హ్యాండ్ బ్యాగ్ దొంగిలించిన నిందితుడి అరెస్ట్

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసులు అనుమానిత వ్యక్తులపై గట్టి నిఘాను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో ది.30.07.2017న సి.సి.యస్. పోలీసులు పండిట్ నెహ్రూబస్ స్టాండ్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించగా ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది.

విచారణలో ది.8.7.17న రాత్రి సుమారు 11 గంటల సమయంలో బందర్ రోడ్డు నందు ఆర్.టి.ఏ. కార్యాలయం రోడ్డు ప్రారంభంలో ఆగి ఉన్న ఒక కారు డోరుతీసి సెల్‌ఫోన్ మరియు కొంత నగదు కలిగిన బ్యాగ్‌ను దొంగిలించినట్లు వెల్లడవడంతో ఇతన్ని అరెస్ట్ చేసి, ఇతని వద్ద నుండి సెల్‌ఫోన్ మరియు కొంత నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

భీమవరానికి చెందిన కలిగట్ల విజయ్ శంకర్ అలియాస్ శంకర్ (29) 8 నెలల క్రితం విజయవాడ కృష్ణలంకకు వచ్చి ఇక్కడ కార్పెంటర్ పనులు చేస్తున్నాడు. శంకర్‌కు మద్యం ఇతర చెడు వ్యసనాలు ఉండటంతో వచ్చే ఆదాయం జల్సాలకు సరిపోక చిల్లర దొంగతనాలు చేసి వచ్చిన డబ్బు ఖర్చు చేసేవాడు. ది.8.7.17న రాత్రి సుమరు 11 గంటల సమయంలో ఆర్.టి.ఓ. రోడ్డు మొదట్లో కారును ఆపి అక్కడ పార్క్ చేసి ఫుడ్‌కోర్టు వైపుకు వెళ్ళిపోయారు. ఐతే కారుదిగి వెళ్ళిన వారు డోర్ సరిగా వేయకపోవడాన్ని గమనించి శంకర్‌వేయకుండా ఇది గమనించిన శంకర్ కారు డోర్ తీసి హ్యాండ్ బ్యాగ్‌ను దొంగిలించి, కొంత దూరం వెళ్ళి హ్యాండ్ బ్యాగ్‌ను తెరచి చూడగా అందులో సెల్‌ఫోన్, రూ.1,100/-ల నగదు మరియు ఇంటి తాళాలు ఉన్నాయి. సెల్‌ఫోన్ మరియు నగదును తీసుకుని హ్యాండ్‌బ్యాగ్‌ను పడేసి అక్కడి నుండి వెళ్ళిపోయాడు.

ఈ నేపథ్యంలో ది.30.07.2017న సి.సి.యస్. పోలీసులు పండిట్ నెహ్రూబస్ స్టాండ్ సమీపంలో తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో పోలీసులను గమనించి పారిపోయేందుకు ప్రయత్నించిన నిందితుడిని అరెస్ట్ చేసి, అతని వద్ద నుండి సెల్‌ఫోన్ మరియు కొంత నగదును స్వాధీనం చేసుకోవడం జరిగింది.

-- xx --